# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 30. 06. 2025 | 24 క్యారెట్లు 1,00.00 | కిలో వెండి 1,19,000 | 25 °C | సంపుటి:3 | సంచిక:183

www.vishalabharati.com




## తెలంగాణ మహిళలపై ప్రధాని మోదీ ప్రశంసలు

- మన్ కీ బాత్‌లో తెలంగాణ మహిళలపై ప్రధాని మోదీ ప్రశంసలు
- తెలంగాణ మహిళలు చిరుధాన్యాలతో బిస్కెట్లు, పర్యావరణ అనుకూల ప్యాడ్లను ప్రశంసించారు

మిగతా 2లో



## తెలంగాణ కాంగ్రెస్‌తో బీజేపీ దోస్తీ

- కాంగ్రెస్ పై విచారణకు కేంద్రానికి ఏం అడ్డు వస్తుంది?- కేటీఆర్
- కేంద్ర హోంమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా
- ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీ కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ
- రాహుల్-రేవంత్ కలిసి ఆర్ఆర్ టాక్స్ పేరిట దోచుకుంటున్నారు

**శాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలోని రేవంత్ సర్కారు.. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏటీఎంలా మారిపోయిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన మీరు, మరి కేంద్ర హోంమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా..? అని అమిత్ షాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో.. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి కేంద్రానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించగలరా..? అని అడిగారు.

ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీ కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్టుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా..? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక, రేవంత్‌ను బీజేపీ పావుగా వాడుకుం టున్న మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. గతంలో దేశ ప్రధాని మోదీ వచ్చినప్పుడు, ఏకంగా రాహుల్-రేవంత్ కలిసి ఆర్ఆర్ టాక్స్ పేరిట దోచుకుం టున్నారని ధ్వజమెత్తారు కానీ దర్యాప్తున కు మాత్రం నేటికీ ఆదేశించలేదు. దేశ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి హోదాలో మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా..? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్ర అడ్డుకట్ట వేయలేదా..? అని

మిగతా 3లో



- నిజామాబాద్‌లో పసుపు బోర్డు జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవంలో అమిత్ షా
- 2026 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మారుస్తాం
- నక్సలైట్లు లొంగిపోతే పునరావాసం కల్పిస్తాము
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంలా మార్చింది

2లో

# నక్సలిజం లేకుండా చేస్తాం అమిత్ షా



## వైద్య విద్యార్థులకు తీపి కబురు

- మెడికోలకు స్టైఫండ్ 15 శాతం పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- వేలాది మంది విద్యార్థులకు ఆర్థికంగా ఊరట
- మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 16వేల మంది సిబ్బంది పదవీ కాలాన్ని పొడిగిస్తూ కీలక నిర్ణయం

మిగతా 2లో

## మారనున్న రైతుల తలరాతలు

- పసుపు బోర్డు ఎట్టకేలకు నిజమైంది
- నిజామాబాద్‌లో అధికారికంగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమైంది
- పసుపు పంట సాగు చేసే రైతులకు ఇది మైలురాయిగా నిలవనుంది.
- ఇక రైతు నైతికంగా బలపడటమే కాదు, ఆర్థికంగా కూడా లాభపడే రోజులు రానున్నాయి

4లో





## త్రివిధ దళాల పోరాటానికి చిహ్నంగా
# సింధూర్ కాలనీ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మన దేశ త్రివిధ దళాల పోరాటానికి చిహ్నంగా కాలనీకి సింధూర్ అనే పేరు పెట్టినట్లు మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ లోని లక్ష్మీ గూడ వాంబే కాలనీ లో నూతనంగా నిర్మించిన సింధూర్ కాలనీ ఆవిష్కరణ బోర్డు ను స్థానికులతో కలిసి ఆయన ఆదివారం ఆవిష్కరించారు. స్థానికంగా ఆయన అభివృద్ధి పనులు చేపట్టినందుకు కృతజ్ఞతగా సత్కరించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. త్రివిధ దళాల వీర పోరాటానికి చిహ్నంగా కాలనీకి సింధూర్ అని నామకరణం చేసినట్లు వివరించారు.
ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో అడికే జనార్ధన్, సుబ్బారెడ్డి, మనీష్ తివారి, మధుసూదన్ రెడ్డి, ఉజ్వల్, అడికే శివ, సంతోష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగికి పదవీ విరమణ
# సహజం

**తొర్రూరు-విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న రావుల నారాయణ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం తొర్రూరులో తిరుమల గార్డెన్ లో హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ రావుల నారాయణ-విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు నారాయణ తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. తెలుగు మాస్టర్ నారాయణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం నారాయణ -విజయలక్ష్మి దంపతులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమెంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మిరియాల సతీష్ రెడ్డి, కొరవి సుధాకరాచారి, మురళీ కృష్ణ, శ్రీధర్ రెడ్డి, ఇట్టే సోమిరెడ్డి, విప్లవ రెడ్డి, రమేష్, సురేందర్, ఎం. రవి, డాక్టర్ రామ కృష్ణ, వంశీకృష్ణ, విజయకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళలపై
# ప్రధాని మోదీ ప్రశంసలు

- భారతదేశంలో సామాజిక సంక్షేమం పెరిగింది
- యోగాకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుంది
- భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తి



**విశాలభారతి, నేషనల్ డెస్క్:**
మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. భారతదేశ సామాజిక పురోగతి, ఆరోగ్య రంగంలో విజయాలు, మహిళా సాధికారతతో పాటు చారిత్రక మైలురాళ్ల గురించి ప్రస్తావించారు. ఇటీవల అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విషయాలను, స్ఫూర్తిదాయకమైన స్థానిక అంశాలు, దేశవ్యాప్తంగా జరుగుతున్న మార్పులను ప్రధాని మోదీ పేర్కొన్నారు. తెలంగాణలోని భద్రాచలం మహిళలు సాధించిన విషయాన్ని ముఖ్యంగా ప్రస్తావించారు.

**భారతదేశంలో 64శాతం మందికి పైగా సామాజిక భద్రత**

భారతదేశంలో సామాజిక సంక్షేమం పెరిగిందని హైలైట్ చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ: "అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం దేశ జనాభాలో 64 శాతానికి పైగా, అంటే దాదాపు 95 కోట్ల మంది ఏదో ఒక సామాజిక భద్రతా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. 2015 నుండి దేశం ఎంతగానో అభివృద్ధి చెందింది. 2015లో కేవలం 25 కోట్ల మంది మాత్రమే సామాజిక భద్రతను పొందారు." అని పేర్కొన్నారు.

**ట్రాకోమా రహిత దేశంగా భారత్**

ప్రధాన ఆరోగ్య విజయాలను సాధిస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశం ట్రాకోమా నుండి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించింది. ట్రకోమా అనేది శాశ్వత అంధత్వానికి దారితీసే వ్యాధి" అని మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు.

**తెలంగాణ మహిళలపై ప్రధాని మోదీ ప్రశంసలు**

దేశంలో మహిళా సాధికారితపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణలోని భద్రాచలం ప్రాంతానికి చెందిన మహిళల ప్రయత్నాలను నేటి మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధాని మోదీ హైలైట్ చేశారు: "తెలంగాణలోని భద్రాచలం ప్రాంతానికి చెందిన మహిళలు మిల్లెట్‌లతో బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఆ మిల్లెట్ల బిస్కెట్లు ఎంతో ఆరోగ్యకరమైనవి. అందువల్ల హైదరాబాద్ నుంచి అవి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయి." దాంతో పాటు పర్యావరణ అనుకూల శానిటరీ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో వారి కృషిని మెచ్చుకున్నారు. "వారు పర్యావరణ అనుకూల గిరి శానిటరీ ప్యాడ్‌లను తయారు చేస్తున్నారు. కేవలం 3 నెలల్లో ఆ మహిళలు ఏకంగా 40,000 ప్యాడ్‌లను తయారు చేసి విక్రయించారు" అని మోదీ గుర్తుచేశారు.

**యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం**

యోగాకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుండటంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నాం. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం అవుతోంది. అనారోగ్య సమస్యలకు యోగా చెక్ పెడుతోంది. శారీరక, మానసిక ఆరోగ్యం యోగా ద్వారా సాధ్యం. యుద్ధాలు సైతం యోగా ద్వారా ఆగిపోతాయని" మోదీ అన్నారు.

**అమర్‌నాథ్ యాత్ర పునఃప్రారంభం: మోదీ శుభాకాంక్షలు**

పవిత్ర యాత్ర అమర్‌నాథ్ యాత్ర పునఃప్రారంభంపై సంతోషంగా ఉన్నారు. "అమర్‌నాథ్ యాత్ర చాలా కాలం తర్వాత ప్రారంభమైంది. యాత్రికులందరికీ శుభాకాంక్షలు' తెలిపారు ప్రధాని మోదీ.

**ఎమర్జెన్సీపై**

భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాత రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించి పోరాడిన వారిని గౌరవించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు. "ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం గుర్తుంచుకోవాలి. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి అలాంటి వారి పోరాటాలు మనకు స్ఫూర్తినిస్తాయని" అన్నారు.

## నక్సలిజం లేకుండా చేస్తాం
# అమిత్ షా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
నిజామాబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన రైతు సమ్మేళనంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ అంతర్గత భద్రత, రాజకీయాలపై కీలక ప్రసంగం చేశారు. ముఖ్యంగా.. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన పునరుద్ఘాటించారు. 2026 మార్చి 30 నాటికి భారతదేశాన్ని నక్సల్ రహితంగా మారుస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో.. హింసాకాండను విడనాడి, జనజీవన స్రవంతిలోకి తక్షణమే తిరిగి రావాలని నక్సలైట్లకు ఆయన పిలుపునిచ్చారు.

**ఉగ్రవాదంపై కఠిన వైఖరి..**

అమిత్ షా తన ప్రసంగంలో దేశ రక్షణ, అంతర్గత భద్రతపై మోదీ ప్రభుత్వ కట్టుబాటును వివరించారు. పాకిస్తాన్ అణుబాంబు బూచిని చూపి భారతదేశాన్ని భయపెట్టాలని చూసినప్పటికీ.. భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తుచేశారు. పుల్వామా, పెహల్గామ్ దాడులకు భారత సైన్యం దీటైన సమాధానం ఇచ్చి ప్రపంచానికి దేశ శక్తిని చాటిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో, దేశంలోని నక్సలిజం అనే చీడను కూడా సమూలంగా పెకిలించివేస్తామని స్పష్టం చేశారు.
నక్సల్ దాడుల్లో దశాబ్దాలుగా ఆదివాసీలు, పోలీసులు, భద్రతా బలగాలు వేలాది ప్రాణాలను కోల్పోయారని, అనేక మంది గాయపడ్డారని షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సలైట్లను నిర్మూలించాలా వద్దా అని నిజామాబాద్ ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్సలైట్లతో చర్చలు జరపాలని



అంటున్నారని, అయితే ఆయుధాలు ధరించిన వారితో కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో చర్చలు జరపదని తేల్చిచెప్పారు. ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామని, ఇప్పటికే 10,000 మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయి సాధారణ జీవితంలోకి వచ్చారని గుర్తుచేశారు. ఒకవేళ లొంగిపోకపోతే.. బలవంతంగానైనా నక్సలిజాన్ని అంతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

**తెలంగాణ రాజకీయాలు..**

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహమే దీనికి నిదర్శనమన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించారని, దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇది మోదీ ఇచ్చిన హామీని నెరవేర్చడమేనని, నిజామాబాద్ రైతులు 40 ఏళ్లుగా పసుపు బోర్డు కోసం చేసిన పోరాటానికి ఫలితమని అన్నారు.
పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు, భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతాయని, దీని ద్వారా నిజామాబాద్ పసుపు అంతర్జాతీయ మార్కెట్లకు, ముఖ్యంగా అమెరికా, యూరప్‌లకు ఎగుమతి అవుతుందని వివరించారు.
తెలంగాణలోని మునుపటి భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అనేక అంశాల్లో అక్రమాలు జరిగాయని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంలా మార్చిందని విమర్శించారు. "భారాస పోయింది, కానీ అవినీతి పోలేదు" అని వ్యాఖ్యానించారు.



## వైద్య విద్యార్థులకు
# తీపి కబురు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలోని వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మెడికోలకు స్టైఫండ్ 15 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు వైద్యారోగ్యశాఖలోని డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 16వేల మంది సిబ్బంది పదవీ కాలాన్ని పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం.
రాష్ట్రంలోని మెడికల్ విద్యార్థులకు 15 శాతం స్టైఫండ్ పెంచడంతో వేలాది మంది విద్యార్థులకు ఆర్థికంగా ఊరట లభించింది. మెడికల్, డెంటల్ విద్యార్థులతో పాటు సీనియర్ రెసిడెంట్లకు స్టైఫండ్ ను 15 శాతం పెంచుతున్నట్లు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తాజా పెంపు కారణంగా ఇంటర్న్ లకు నెలకు రూ. 29,792 స్టైఫండ్ లభించనుంది. పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్ లో రూ. 67,032 గౌరవ వేతనం, సెకండ్ ఇయర్ లో రూ. 70,757.. ఇక ఫైనల్ ఇయర్ లో రూ. 74,782 గౌరవ వేతనం లభించనుంది.
స్టైఫండ్ పెంపుతో పాటు, తెలంగాణ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న దాదాపు 16,448 మంది ఉద్యోగుల సర్వీసును మరో ఏడాది పాటు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పొడిగింపు ఏడాది పాటు ఉంటుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పని చేస్తున్న వివిధ కేటగిరీల ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ప్రస్తుతం 4,772 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 8,615 మంది ఔట్ సోర్సింగ్, హానరోరియమ్ పోస్టుల్లో 3,056 మంది పని చేస్తున్నారు. మరో 5 మంది మీ కింద పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
30. 0 6. 2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ హత్యా దివాస్ కార్యక్రమం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ప్రజాస్వామ్యాన్ని తొక్కేసి, ప్రజల హక్కులు కాలరాసి, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధించి, కేవలం తన అధికారమే పరమావధిగా ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా. నేటి పౌరులకు నాటి చీకటి రోజుల గురించి అవగాహన కల్పించడానికి బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ హత్యా దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం రంగా రెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ , ఎల్. బి.నగర్ ఇంచార్జ్ సామ రంగా రెడ్డి , హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు ఎల్. బి. నగర్ నియోజకవర్గ బీజేపీ కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదం సంతోష్ పుట్టినరోజు వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి :**
అదం సంతోష్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సికింద్రాబాద్ నియోజవర్గం సీతాఫల్ మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి అదం సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు స్థానిక ప్రజలు, అభిమానులు మహిళలు పాల్గొని పెద్ద ఎత్తున నిర్వహించారు . ఈ సందర్భంగా సంతోష్ ముందుగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి, హనుమంత్ రావు, మేయర్ విజయ లక్ష్మీ, ఎమ్మెల్యే శ్రీ గణేష్, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఫిరోజ్ ఖాన్ లు అదం సంతోష్ ను కలసి పుష్పగుచ్ఛాలు అంద చేశారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాక్షించారు.
ఈ సందర్భంగా అదం సంతోష్ మాట్లాడుతూ..... పేద సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ఇందిరమ్మ రాజ్యంలోని ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు
ఈ కార్యక్రమంలో అదం ఉమాదేవి, అదం సృజన కుమార్, జలంధర్ రెడ్డి, అమర్నాథ్ గౌడ్, అనిల్ కుమార్, షకీల్, చక్రి, బబ్లూ, కిషోర్ యాదవ్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతోనే

# ప్రగతి సాధ్యం

### సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం రజతోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ లోని మార్కండేయనగర్లోని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ పాలక మండలి సంకల్పించిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తనవంతు పూర్తి సహకారం అదిస్తానన్నారు. ఆదివారం శివరాపల్లి ప్రజాభవన్లో సత్యసాయి పొందుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సంఘం రజతోత్సవ మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈసందర్భంగా 25 ఏళ్ల క్రితం స్థాపించిన సత్యసాయి పొదుపు సంఘం నెలకు రూ.30 పొదుపుతో ప్రారంభమై 664 మంది సభ్యులకు సేవలందిస్తూ 5 కోట్ల టర్నోవర్తో అభివృద్ధి పథంలో కొనసాగడం సంతోషకరంగా ఉందన్నారు. ఈసందర్భంగా సంఘ వ్యవస్థాపక కార్యదర్శి, సలహాదారుడు గద్దె యాదగిరి, సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, గద్దె క్రిష్ణ, పగిడిమర్రి వాసు, సంఘం ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోటపవన్ కుమార్, పాలక మండలి సభ్యులు కంది అశోక్, కైరంకొండ శంకర్, విడెం రమేష్, శిరందాసు నరేందర్, గంజి నరేష్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భాను చందర్ తదితరులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఫంక్షన్హాల్ నిర్మాణానికి తన సహకరిస్తానన్నారు.
అనంతరం సంఘం చార్డెట్ ఆడిటర్ వెంకటేష్, మేనేజర్ బొల్ల లక్ష్మీ నారాయణ, అకౌంటెంట్లు పాటు దివంగత సంఘ వ్యవస్థాపక, పాలక మండలి సభ్యుల జ్ఞాపకార్థం మెమెంటోలు అందజేశారు. అకౌంటెంట్ వేదవ్యాస్, ఆడిటర్ జయసింహారెడ్డి, ఇంటర్నల్ శ్రీరామ్ రాజు, మార్కండేయ పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాల భారతి:**
హయత్ నగర్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వివిధ కాలనీ వాసులు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శ్రీకరా హాస్పిటల్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ, అదేవిధంగా పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి కాలనీవాసులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు సత్తు నాగయ్య, గంట శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, జై భారత్ రెడ్డి,బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు ఎర్ర శ్రీకాంత్,అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థంగా

# 100 హెల్మెట్లను పంపిణీ చేసిన మిత్రులు




నటనంటనటన**దేవరుప్పుల, విశాలభారతి:**
సింగరాజుపల్లి గ్రామంలో ఎస్ఐ ఊర సృజన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్మెట్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ప్రాణ రక్షణకై ధరించాలి మనం మొబైల్ కు ఇస్తున్న జాగ్రత్తలు ప్రాణాన్ని రక్షించే హెల్మెట్ కు ఇవ్వటం లేదని, 20.000/- మొబైల్ కు అతి జాగ్రత్తగా ఉండడానికి పౌచ్, గ్లాస్ ఇలాంటివి అమర్చుకుంటాము కానీ ప్రాణాన్ని కాపాడే హెల్మెట్ మాత్రం ధరించలేక పోతున్నామని ,ఈ సంవత్సరంలో హెల్మెట్ లేకపోవటం వలన దాదాపు 13 మంది యాక్సిడెంట్లో చనిపోవడం జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు.యువత మాట్లాడుతూ గత 8/6/25 ఆదివారం రోజున మందుగులోజు వినయ్ కుమార్ (27)తండ్రి పరమాత్మచారి వృత్తిరీత్యా ప్రతిరోజు లాగే పనికి వెళ్తున్న కార్యక్రమంలో ఉదయం 7 గంటలకే, పనికి జనగాం వెళ్తుండగా వనపర్తి-వడిచర్ల మధ్యలో ఎదురుగా వచ్చిన డీసీఎంను ఢీకొట్టడంతో అక్కడికక్కడే తల నుజ్జునుజ్జు అయ్యి మరణించడం జరిగిందని,ఇందులో భాగంగా ఈరోజు వినయ్ స్నేహితులు తన మరణాన్ని జీర్ణించుకోలేక మానవ దృక్పథంతో మా స్నేహితుడు యాక్సిడెంట్లో హెల్మెట్ పెట్టుకొని ఉంటే చనిపోయేవాడు కాదేమో, కొంచెం ప్రాణాలతోనైనా బ్రతికి బయటపడి మాతో స్నేహబంధం,సహజీవనం గడుపు నేమో, అన్న ఆలోచనలతో, కాలనీ మరియు గ్రామంలోని స్నేహితులంతా కలిసి ఇలాంటి బాధ మా గ్రామంలో ఇంకెవరికి కలగకూడదని, వినయ్ జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రతీ కుటుంబానికి సహాయంగా ఉండాలని, ఇలా ఎంతోమంది స్నేహితులు యాక్సిడెంట్ లో కోల్పోయిన వారందరూ ఎంతో బాధ కరంగా దిగులు పడుతూ ఉండవచ్చు, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ, బైకు ఉన్న ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించి, గ్రామంలోని ప్రతి బైకు ఉన్న వ్యక్తికి హెల్మెట్ లేకుండా ప్రయాణించ కూడదని, ఇంటింటికి అవగాహన కల్పిస్తూ,100 హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.గ్రామ ప్రజలంతా యువతకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీతో పాటు పోలీసు సిబ్బంది యాకేష్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, వడ్లకొండ పద్మయ్య, మహమ్మద్ పాషా, మేకపోతుల రవి, రచ్చ ఎల్లప్ప వడ్లకొండ పద్మయ్య పాల్గొన్నారు.



## తెలంగాణ కాంగ్రెస్తో

# బీజేపీ దోస్తీ

మొదటి పేజీ తరువాయి...
ప్రశ్నల వర్షం కురిపించారు కేటీఆర్.
మరోవైపు.. ధాన్యం దిగుబడిలో పంజాబ్నే తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులున్నా, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు.
ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా..? అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా? ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి..? అని కేటీఆర్ నిలదీశారు.
ఏపీలోని టీడీపీ ప్రభుత్వం చేపట్టిన బనకచర్లకు నదుల అనుసంధానం ముసుగులో కేంద్రం బంగారు బాటలు వేయడం.. గోదావరిపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాయడం కాదా..? విభజన చట్టం ప్రకారం అడవిబిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు కర్మాగారానికి పాతరేసి, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఐటీఐఆర్ ప్రాజెక్టును కూడా రద్దుచేయడం తెలంగాణ ప్రజలకు కేంద్రం చేసిన ద్రోహం కాదా..? పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తిపలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా..? కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న బీజేపీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి రాదు. రాలేదు.. అని కేటీఆర్ స్పష్టం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
30. 0 6. 2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న
# మధు సూదన్ రెడ్డి

అబ్దుల్లా పూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామానికి చెందిన కట్ట రామచందర్ పదవి విరమణ కార్యక్రమం కోహెడ నందు గల సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరై పదవి విరమణ చేస్తున్న కట్ట రామచందర్ ని ఘనంగా సన్మానించారు,ఒక అంధుడిగా ఉండి గత 23 సంవత్సరాలుగా వసతి గృహ విద్యార్థులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వసతి గృహ అధికారులతో పాటు కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

– పెద్ద అంబర్ పేట్, విశాలభారతి

# మారనున్న రైతుల తలరాతలు

- పసుపు బోర్డు ఎట్టకేలకు నిజమైంది
- నిజామాబాద్‌లో అధికారికంగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమైంది
- పసుపు పంట సాగు చేసే రైతులకు ఇది మైలురాయిగా నిలవనుంది.
- ఇక రైతు నైతికంగా బలపడటమే కాదు, ఆర్థికంగా కూడా లాభపడే రోజులు రానున్నాయి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
"ఏళ్ల తరబడి కలగా మిగిలిన పసుపు బోర్డు ఎట్టకేలకు నిజమైంది. నిజామాబాద్‌లో అధికారికంగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమైంది. దీనితో తెలంగాణ రైతుల ఆశలు తిరిగి జాలువారాయి. పసుపు పంట సాగు చేసే రైతులకు ఇది మైలురాయిగా నిలవనుంది. ఇక రైతు నైతికంగా బలపడటమే కాదు, ఆర్థికంగా కూడా లాభపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి."
"తెలంగాణలో పసుపు పంట సాగు చేసే రైతులు ఏళ్ల తరబడి ఒకే డిమాండ్ చెబుతూనే వచ్చారు. పసుపు బోర్డు కావాలి.. నేరుగా రైతుల అవసరాలను తీర్చేలా ఓ సంస్థ ఉండాలి. నిజామాబాద్ ప్రాంతంలో పసుపు పంట విస్తృతంగా సాగవుతుంది. పసుపు ధరలు మారిపోతుండటంతో రైతులు ఎప్పటికప్పుడు నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు ఏ ధర వస్తుందో తెలీదు, ఎగుమతుల పరిస్థితి స్పష్టంగా ఉండదు. ఈ నేపథ్యంలో పసుపు బోర్డు ఉండాలని, మార్కెట్‌కు కనెక్టివిటీ ఉండాలని, ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించాలని రైతులు ఎన్నోసార్లు ఉద్యమాలు చేశారు.
ఇప్పుడు ఆ కల నిజమైంది. కేంద్ర వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇది దేశంలో మొదటిసారి పసుపు పంటకే ప్రత్యేకంగా ఏర్పాటైన బోర్డు కావడం గమనార్హం. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా బోర్డును ప్రారంభించగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారికంగా కార్యాలయాన్ని ప్రారంభించారు."

**"పసుపు ధరలకు మద్దతు**

ఇప్పటివరకు రైతులు ఎవరికి చెప్పుకోవాలో, ఎవరి వద్ద సహాయం తీసుకోవాలో తెలియక తికమక పడేవారు. ఇకపై పసుపు బోర్డు ద్వారా మార్కెట్ సమాచారం, ఎగుమతి అవకాశాలు, మద్దతు ధరలు వంటి అంశాలపై తేలికగా సమాచారం లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోర్డు మార్కెట్‌లో పసుపు ధరలను స్థిరంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటుంది.

**సాగు విధానాల్లో మార్పు, శిక్షణ**

బోర్డు రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ ఇవ్వనుంది. పసుపు నాణ్యత పెరిగేలా, దిగుబడులు మెరుగుపడేలా నూతన విత్తనాలు, పద్ధతులు ప్రవేశపెడతారు. రైతులు శాస్త్రీయంగా పంట సాగు చేయడం ద్వారా మంచి ధరలకు అమ్మే అవకాశముంటుంది. ఇలా పసుపు బోర్డు ఆధ్వర్యంలో రైతుకు శిక్షణతో పాటు సాంకేతిక సహాయంతో సాగు మెరుగవుతుంది.

**ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల పెంపు**

పసుపును కేవలం పచ్చడి లేదా వంటలకే కాదు, ఔషధంగా, కాస్మెటిక్స్‌లో, హెల్త్ ప్రొడక్ట్స్‌లోనూ విస్తృతంగా వాడుతున్నారు. ఈ అవసరాన్ని గుర్తించిన బోర్డు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఇలా చేస్తే రైతులు తక్కువ ధరకు అమ్మకాలు చేయాల్సిన అవసరం లేకుండా, ప్రాసెసింగ్ ద్వారా అధిక విలువలతో అమ్మే అవకాశముంటుంది. అంతేకాదు, విదేశాలకు ఎగుమతులను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మద్దతు ఇవ్వనుంది."

**'రైతు సమస్యలపై నేరుగా స్పందన**

పసుపు సాగుతో సంబంధం ఉన్న సమస్యలు.. నీటి కేటాయింపు, ఎరువుల కొరత, కరెంటు సమస్యలు, మార్కెట్ లింకులు.. ఇవన్నింటినీ పసుపు బోర్డు నేరుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను వహిస్తుంది. గతంలో ఇవన్నీ రైతులకు భారంగా ఉండేవి. ఇప్పుడు మాత్రం సమస్యల పరిష్కారానికి ఓ అధికారిక వేదిక వచ్చింది.

**ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధి**

పసుపు బోర్డు వల్ల ప్రాసెసింగ్ యూనిట్లు, నిల్వ గోదాములు, ప్యాకేజింగ్ కేంద్రాలు ఏర్పాటు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతకు ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఉపాధి దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఇలా పసుపు ద్వారా ప్రత్యక్షంగా రైతులకు, పరోక్షంగా అనేక మందికి ఉపాధి కలుగుతుంది.

**పసుపు రైతుల గౌరవం పెరుగుతుంది**

ఇప్పటి వరకు ఇతర పంటలపై బోర్డులు ఉండేవి. కానీ పసుపుకూ బోర్డు ఏర్పాటు కావడంతో రైతుల్లో గర్వం, నమ్మకం పెరిగింది. మనకూ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనే భావన రైతుల్లో బలంగా కనిపిస్తోంది. ఇది మానసికంగా రైతులను బలోపేతం చేస్తుంది. ఇక పసుపు రైతును ఎవ్వరూ తక్కువ చూపకూడదు.
నిజామాబాద్ పసుపు బోర్డు ద్వారా పసుపు రైతుల జీవితాల్లో పెద్ద మార్పు రానుంది. మార్కెట్ మద్దతు, శిక్షణ, ఎగుమతులు, ప్రాసెసింగ్, సమస్యల పరిష్కారం వంటి అన్ని అంశాల్లో బోర్డు కీలక పాత్ర పోషించనుంది. ఇది కేవలం ఒక కార్యాలయం కాదు.. ఇది పసుపు రైతుకు న్యాయం చేసే ఒక కేంద్రం. ఇప్పుడు తెలంగాణ రైతుకు ఆశాజ్యోతి కనిపిస్తోంది. ఈ బోర్డు పనితీరుపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఇకపోతే, ఇది రైతు జీవితాన్ని మార్చే తెలంగాణ పసుపు పథకరేఖగా నిలవాలన్నది అందరి ఆశ."

## పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం

**జడ్పీహెచ్ఎస్ హయత్ నగర్ 2002-2003 బ్యాచ్**



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 – 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు హరిన వనస్థలిలోని అనన్య రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు తాజా పరిస్థితులను, వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. తమ చిన్ననాటి చిలిపి చేష్టలను, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.
22 సంవత్సరాల తర్వాత అందరం ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడుతాయన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువకుమని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. నాడు గురువులు నేర్పిన విద్యాబుద్ధిల వల్లనే ఉన్నత స్థాయికి చేరుకున్నామని తెలిపారు. తల్లిదండ్రుల నడక తర్వాత నీతి, రీతి, చైతన్యం కల్పించి తరగతి గదిలో తలరాతలు మార్చింది గురువులేనని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గురువులు జనార్దన్ రెడ్డి, పాపిరెడ్డి, యాదయ్య, వెంకటప్ప రెడ్డి, సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్, కరిమల, సునీత, భాగ్యవతిలు మాట్లాడుతూ ధైర్య సాహసంతో ఉంటే సాధించినది ఏదీ లేదన్నారు, మీ ఆనందానికి అంతులేదని కొని ఆడారు. చదువుకున్న రోజులను గుర్తు చేసి అందరిని అలరింపజేశారు.
హయత్ నగర్ స్కూల్ ను మరువలేమని అక్కడి పిల్లలు క్రమ శిక్షణ కలిగిన వారని అభినందించారు. పెద్దలు, గురువులను గౌరవించాలని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పరుగులు తీయాలని సూచించారు. జీవితం అనేది అట కాదు చదువుతో పాటు సంస్కారం ఉండాలని తెలిపారు. 22 ఏళ్ల తర్వాత మీ అందరిని కలవడం సంతోషాన్ని కలిగించిందన్నారు. పరిగెత్తి పాలు తాగడం కన్నా నిలబడి నీళ్ళు తాగడం మంచిదన్నారు. పిల్లల పెంపకంలో జాగ్రత్త వహించి వారి నడవడికలను గమనించాలని సూచించారు. అనంతరం గురువులను పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వందకు పై చిలుకు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆగష్టు 3 న బోడుప్పల్ లో
# బోనాల జాతర

- 4 న బలిగంప,రంగం కార్యక్రమం
- నిర్ణయించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలు

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగారమైసమ్మ దేవాలయంలో ఆదివారం నాడు గ్రామ పెద్దలు అందరూ కలిసి బోనాల పండుగ సమావేశం నిర్వహించారు. అందరూ సమిష్టిగా ఆగష్టు 3 వ తేదీ నాడు బోనాల జాతర నిర్వహించడానికి కార్పొరేషన్ పెద్దలందరూ నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.